
శ్రీ ధన్వంతరీ మహా మంత్రమ్

- భావార్థముతో -

శ్రీరస్తు

శుభమస్తు





సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



శ్రీ ధన్వంతరీ మహా మంత్రమ్ - భావార్థముతో -

01. శంఖం చక్రం జలౌకాం దధతి అమృతఘటం
చారుదోర్భిచతుర్భిః
సూక్ష్మ స్వచ్ఛాతి హృద్యంశుక పరివిలసన్మౌలీమ్
అంభోజనేత్రం।
కాలాంబుధి ఉజ్జ్వలాంగం కటితటవిలసత్ చారు
పీతాంబరాఢ్యామ్
వందే ధన్వంతరిం తం నిఖిల గదవన
ప్రౌఢ దావాగ్ని లీలం॥

తన నాలుగు చేతులలో శంఖం, చక్రం, పుష్పం, అమృత కలశాలను ధరించి పీతాంబరాలంకృతుడై, కాలమనే కడలిలో శోభిస్తూ సకల వ్యాధులను నివారించే మహా ధన్వంతరికి నమస్కరిస్తున్నాను.

- - - === - - -

02. ఓం నమో భగవతే మహా సుదర్శనాయ వాసుదేవాయ
ధన్వంతరయే
అమృత కలశహస్తాయ సర్వ భయ వినాశకాయ సర్వరోగ
నివారణాయ।
త్రైలోక్యపతయే త్రైలోక్యనిధయే శ్రీ మహా విష్ణు స్వరూపాయ
శ్రీశ్రీశ్రీ ఔషధచక్ర నారాయణ నమః

శ్రీ మహా విష్ణు అవతార రూపుడై సుదర్శన, వాసుదేవ, ధన్వంతరి నామాలతో స్తుతించబడుతూ అమృత కలశాన్ని చేతిలో ధరించి అన్ని భయాలను తొలగించి సకలరోగాలను నివారించే ఔషధచక్ర నారాయణుడవైన నిన్ను అన్ని రోగములనుండి మాకు రక్షణ ప్రసాదించ వలనలసినదిగా ప్రార్థిస్తున్నాను.

- - - === - - -

శ్రీ ధన్వంతరి గాయత్రి:

03. ఓం తత్పురుషాయ విద్మహే అమృతకలశాయ ధీమహీ,
తన్నో ధన్వంతరి ప్రచోదయాత్‌।

అమృత కలశాన్ని చేత ధరించిన విరాట్పురుషుడైన శ్రీ మహా ధన్వంతరిని నాలో విజ్ఞాన జ్యోతులను వెలిగించవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

- - - === - - -

04. ఓం ఆదివైద్యాయ విద్మహే ఆరోగ్య అనుగ్రహాయ ధీమహి,
తన్నో ధన్వంతరి ప్రచోదయాత్‌।

వైద్యులందరికి ఆదివైద్యుడై ఆరోగ్యాన్ని ప్రసాదించే శ్రీ మహా ధన్వంతరికి మాకు జ్ఞానాన్ని ప్రసాదించ వలసినదిగా ప్రార్థిస్తున్నాను.

- - - === - - -

ధన్వంతరి మంత్రమ్:

05. ఓం ధం ధన్వంతరయే నమః।
ఓం ధం ధన్వంతరయే నమః।
ఓం ధం ధన్వంతరయే నమః।

- - - === - - -

06. నామాని ధన్వంతరి ఆదిదేవం
సురాసుర వందిత పాదపద్మం।
లోకే జరా రుక్ భయ మృత్యు నాశకం
దాతారం ఈశం వివిధ ఔషధీనాం॥

ఓం మహా ధన్వంతరీ! నీవు ఆదిదేవుడవు. సురాసురులిరువురూ నీ పాదపద్మాలను ఆశ్రయిస్తారు. సమస్త లోకాలను వృద్ధాప్యం, రోగభయం, అప మృత్యు భయం నుండి కాపాడవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

- - - === - - -

07. అచ్యుతానంత గోవింద విష్ణో నారాయణామృత।
రోగాన్మే నాశయ అశేషాంశు ధన్వంతరయే హరే॥

అచ్యుత, గోవింద, విష్ణు, నారాయణ నామాలతో జపించబడే నీవు ధన్వంతరి రూపంలో అశేషమైన తీవ్రమైన వ్యాధులను నివారించ వలసినదిగా ప్రార్థిస్తున్నాను.

- - - === - - -

08. విష్ణోః కృష్ణ జనార్ధన అచ్యుతమ్ హరే నారాయణ శ్రీపతే
వైకుంఠామృతం కేశవం ముకుందానంద దామోదరం।
శౌరే మాధవం పద్మనాభన్ భగవాన్ గోవింద ధన్వంతరే
రోగాన్మే నిత్యం నివర్త్యతుతే నామామృతం సంప్రతాం॥

విష్ణువు, కృష్ణ, జనార్ధన, అచ్యుత, హరి, నారాయణ, శ్రీపతి, వైకుంఠవాస, కేశవ, ముకుంద, దామోదర, శౌరి, మాధవ, పద్మనాభ, గోవింద, ధన్వంతరి ఇత్యాది నామాలతో మాచే స్తుతించబడు నారాయణుడు అన్ని రోగములను నివారించుగాక.

- - - === - - -

- - ఇతి " శ్రీ ధన్వంతరి మహా మంత్రం " సంపూర్ణమ్ - -

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)